# Krishna University Inter-Collegiate HandBall(Women) Tournament on 4-12-2017






KRUIC HANDBALL WOMEN TOURNAMENT WINNERS

KRISHNA UNIVERSITY HANDBALL WOMEN TEAM 2017-18

## PAPER CLIPPING



### మహిళల హ్యాండ్‌బాల్ ఛాంప్ ఆంధ్రా లయోల

విజేత జట్టు సభ్యులకు ట్రోఫీ అందజేస్తున్న డీఎస్‌డీవో

**విజయవాడ క్రీడలు:** కాకరపర్తి భావన్నారాయణ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళల హ్యాండ్ బాల్ పోటీల్లో ఆంధ్రా లయోలా కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకోగా.. ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల జట్టు రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. సోమవారం నిర్వహించిన లీగ్ పోటీల్లో ఆంధ్రా లయోలా కళాశాల జట్టు ఆరు పాయింట్లతో ప్రథమ, ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల జట్టు నాలుగు పాయింట్లతో ద్వితీయ, ఆతిథ్య కేబీఎన్ కళాశాల జట్టు రెండు పాయింట్లతో తృతీయ స్థానాల్లో నిలవగా.. మైలవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా, హాజరై విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు అందించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపల్, టోర్నీ కార్యనిర్వాహక కమిటీ ఛైర్‌పర్సన్ డాక్టర్ వి.సుభాషిణి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి, కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎం. సాంబశివరావు పర్యవేక్షించారు.

**అంతర్ వర్సిటీ పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు:** వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి నిర్వహించే దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే కృష్ణా వర్సిటీ జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారిణులకు ఈ నెల 5వ తేదీ నుంచి కళాశాలలో వర్సిటీ జట్టు శిక్షణ శిబిరం నిర్వహిస్తారు. వీరు 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోపు ఎంపిక కమిటీ కార్యదర్శి, కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్‌సాంబశివరావుకు రిపోర్టు చేయాలి.

**జట్టు సభ్యులు:** ఎ.మనీష, కె.సుష్మా స్వరాజ్, టి.నవ్యసుమ, పి.ఆదిలక్ష్మి (ఆంధ్రా లయోలా కళాశాల), ఎస్.విజయవల్లి, డి.తారాబాయి, ఎ.హేమలత (ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల), కె.కల్యాణి, ఎం.వాణి, ఎం.శివకుమారి (కేబీఎన్ కళాశాల), కె.విజయలక్ష్మి (డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం), ఇ.రమ్య (ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల)

### ...క్రా ఛాంపియన్‌షిప్‌కు జిల్లా జట్టు

...డలోని మహాత్మా జూనియర్ కళాశాల మైదానంలో ...ు అంతర్ జిల్లాల సబ్ జూనియర్ (అండర్-14) ...ను సోమవారం ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ ...ఘం కార్యదర్శి సింహాద్రి రమేష్ తెలిపారు. బాలుర ...యకుమార్, బి.సాయికుమార్, బాలికల విభాగంలో ...కేషాహినాలు ఎంపికయ్యారని పేర్కొన్నారు.



షీల్డు అందుకుంటున్న ఆంధ్ర లయోల కాలేజీ, సిద్ధార్థ మహిళా కళాశాల జట్లు

### కేయూ బాలికల హ్యాండ్‌బాల్ క్రీడా పోటీలు
### విజేత ఆంధ్ర లయోలా కాలేజి

**విజయవాడ స్పోర్ట్స్** : నగరంలోని కేబీఎన్ కాలేజీలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ ఇంటర్ స్థాయి హ్యాండ్‌బాల్ సీనియర్ బాలికల పోటీలు సోమవారం జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా డీఎస్‌డీవో బి.శ్రీనివాసరావు, కె.బి.ఎన్.కాలేజీ, ఈసీ మెంబర్ జె.నాగశ్రీనివాసరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో ఆంధ్ర లయోల కాలేజీ, రెండవ స్థానంలో సిద్ధార్థ మహిళా కళాశాల (విజయవాడ), మూడవ స్థానంలో కెబిఎన్ కాలేజీ, నాల్గవ స్థానంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ (మైలవరం) జట్లు నిలిచాయి. గెలుపొందిన క్రీడాకారులకు కేబీఎన్ కాలేజీ స్పోర్ట్స్ ఆర్గనైజర్ ఎం.సాంబశివరావు అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి Tue, 05 December 2017
epaper.andhrajyothy.com//c/24281594